RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 86 | ఏప్రిల్ 15 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 86 | April 15 Wednesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


**ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టిస్తారా..? రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన కిషన్‌రెడ్డి** 2

# అభివృద్ధిపథంలో తెలంగాణ ముందుకు

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ జనసంఘర్షణ

దేశానికి మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఇద్దరూ రెండు కళ్ల వంటి వారని, వారిద్దరి ఆశయాలతోనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన నివాళులు అర్పించారు. స్వతంత్ర సంగ్రామంలో గాంధీజీ అహింసా మార్గం ఎంతటి స్ఫూర్తినిచ్చిందో, ఆధునిక భారత నిర్మాణంలో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అంతటి కీలక పాత్ర పోషించిందని ఆయన కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పోరాట పటిమను గుర్తుచేసుకున్న సీఎం, అంబేడ్కర్ చూపిన మార్గదర్శకత్వంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టతనిస్తూ, దళిత వర్గాల అభ్యున్నతికి తాము పెద్దపీట వేస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. గత పదేళ్ల పాలనలో దళితులకు సరైన ప్రాధాన్యం లభించలేదని విమర్శించిన ఆయన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత బిడ్డలు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా అత్యున్నత పదవుల్లో ఉండటం చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే 67 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, అందులో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకే దక్కాయని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూ, విధ్వంసకర పాలన వల్ల జరిగిన నష్టాన్ని సరిదిద్దుతూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియపై కేంద్రం అనుసరిస్తున్న తీరును సీఎం తీవ్రంగా తప్పుబట్టారు. కుటుంబ నియంత్రణ పాటించి జనాభా నియంత్రణలో ఆదర్శంగా నిలిచిన దక్షిణాది రాష్ట్రాలకు, లోక్‌సభ సీట్ల తగ్గింపు రూపంలో

➢ మిగతా 2వ పేజిలో..

# అప్రమత్తంగా ఉండండి

ఎండలు తీవ్రంగా ఉన్నాయని అధికారుల హెచ్చరిక .. కీలక సూచనలు చేసిన మంత్రి



హైదరాబాద్ జనసంఘర్షణ

తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ మరియు ప్రభుత్వ అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటేశాయి. రాబోయే రోజుల్లో ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ పేర్కొంది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల మరియు హైదరాబాద్ జిల్లాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ భయంకరమైన ఎండల నుండి ప్రజలు రక్షణ పొందేందుకు మంత్రి సీతక్క కొన్ని కీలక సూచనలు చేస్తూ మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు రావద్దని, అత్యవసరమైన పనులను ఉదయం 6 గంటల నుండి 10 గంటల లోపు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ లేదా తలపాగా ధరించడం తప్పనిసరి అని, దీనివల్ల వడదెబ్బ బారి నుండి కొంతవరకు రక్షణ లభిస్తుందని ఆమె స్పష్టం చేశారు. అలాగే, అధికారులందరూ గ్రామ మరియు మండల స్థాయిల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, పంచాయతీల్లో తాగునీటి సదుపాయాలను మెరుగుపరచాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా ఎండలో పనిచేసే

➢ మిగతా 2వ పేజిలో..

# పవర్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**10 మంది మృతి.. 40 మందికి గాయాలు**



సంక్తి జనసంఘర్షణ

ఛత్తీస్‌గఢ్‌లోని సక్తి జిల్లాలో గల వేదాంత పవర్ ప్లాంట్‌లో సంభవించిన బాయిలర్ పేలుడు పదిమంది కార్మికుల ప్రాణాలను బలిగొనగా, మరో 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్లాంట్‌లో అకస్మాత్తుగా తలెత్తిన సాంకేతిక లోపం కారణంగానే ఈ భారీ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎంతలా ఉందంటే ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తుండగా,

➢ మిగతా 2వ పేజిలో..

# మహిళ రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నాం

### ప్రధామంత్రి నరేంద్రమోడీ



న్యూఢిల్లీ జనసంఘర్షణ

రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లను అమలు చేసి, మన ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు దేశంలోని మహిళా లోకాన్ని ఉద్దేశించి ఆయన రాసిన లేఖ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వివిధ రంగాల్లో

➢ మిగతా 2వ పేజిలో..

# దేవ్‌భూమిని శుభ్రంగా ఉంచాలి

న్యూఢిల్లీ జనసంఘర్షణ

వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరగనున్న కుంభమేళాకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఈ పవిత్రమైన ఉత్సవాన్ని అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక విలువలకు ప్రతిబింబంగా నిర్వహించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 'దేవ్‌భూమి'ని శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, ప్రజలపై కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతూ, పరిశుభ్రతను పాటిస్తూ ఈ వేడుకను విజయవంతం చేయాలని ఆయన దేశ ప్రజలను కోరారు. అలాగే, త్వరలో ప్రారంభం కానున్న మినీ చార్‌ధామ్

➢ మిగతా 2వ పేజిలో..



# ఓవర్ లోడ్‌కు చెక్

న్యూఢిల్లీ జనసంఘర్షణ

జాతీయ రహదారులపై ఓవర్‌లోడ్‌తో ప్రయాణించే వాహనాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 'జాతీయ రహదారుల రుసుము నాలుగో సవరణ నిబంధనలు-2026' పేరుతో కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ఈ నిబంధనలు ఏప్రిల్ 15, 2026 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వస్తున్నాయి. రహదారుల భద్రతను పెంపొందించడం మరియు మౌలిక సదుపాయాలను రక్షించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, వాహనం అనుమతించిన స్థూల బరువు కంటే అదనపు భారాన్ని బట్టి జరిమానాలు విధిస్తారు. వాహనదారులకు కొంత ఊరటనిస్తూ, 10 శాతం వరకు అదనపు బరువు ఉంటే

➢ మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
15 బుధవారం, ఏప్రిల్ 2026

## అభివృద్ధిపథంలో తెలంగాణ ముందుకు

**మొదటిపేజీ తరువాయి..** శిక్ష పడటం అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికనే కాకుండా, 50 శాతం జనాభా మరియు 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా 'హైబ్రిడ్ మోడల్'లో డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే తరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## అప్రమత్తంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి..** ఉపాధి హామీ కూలీల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పని ప్రదేశాల్లో నీడ మరియు తాగునీటి వసతిని తప్పనిసరిగా కల్పించాలని ఆమె స్పష్టం చేశారు. మొత్తంగా ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం కోరుతోంది.

## మహిళ రిజర్వేషన్ బిల్లుకు కట్టుబడి ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి..** ఇప్పటికే అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్న మహిళలు, ఇకపై చట్టసభల్లో కూడా కీలక పాత్ర పోషించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దీనికోసం 'నారీ శక్తి వందనం అధినియం' బిల్లులో అవసరమైన సవరణలను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న మూడు రోజుల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. భారతదేశ పురోగతిలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వారి హక్కుల కోసం ఇక ఏమాత్రం ఆలస్యం చేయడం సముచితం కాదని మోదీ అభిప్రాయపడ్డారు. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ దృఢ నిశ్చయమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళల గొంతుక బలంగా వినిపించినప్పుడే దేశ ప్రజాస్వామ్యం మరింత దృఢంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రక రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో ఆమోదం లభించేలా తమ ప్రాంతీయ ఎంపీలను కోరాలని, ఈ విషయంలో మహిళలందరి ఆశీస్సులు, మద్దతు తనకు అవసరమని ఆయన కోరారు. గతంలో ప్రవేశపెట్టిన నారీ శక్తి వందనం అధినియం బిల్లులో భాగంగా, లోక్‌సభలో మూడో వంతు అంటే దాదాపు 273 సీట్లను మహిళల కోసం కేటాయించే దిశగా సవరణలు చేపడుతున్నట్లు ఈ లేఖ ద్వారా ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పవర్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..** వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. ఈ ఘటనపై అధికారులు ఇప్పటికే విచారణను ప్రారంభించి, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్వేషిస్తున్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘోర ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతా ప్రమాణాల గురించి తీవ్ర చర్చకు దారితీస్తోంది. పరిశ్రమల్లోని యంత్రాల నిర్వహణలో మరియు భద్రతా నియమాల అమలులో నిర్లక్ష్యం వహించడం వల్లనే ఇలాంటి విషాదాలు చోటుచేసుకుంటున్నాయని, భారీ పరిశ్రమల్లో భద్రతను అత్యంత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## దేవ్‌భూమిని శుభ్రంగా ఉంచాలి

**మొదటిపేజీ తరువాయి..** యాత్రకు భక్తుల నుంచి భారీ స్పందన వస్తుందని, ఇది స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మరింతగా పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని దిల్లీ–దెహ్రాదూన్ ఎకనమిక్ కారిడార్‌ను కూడా ప్రారంభించారు. 213 కిలోమీటర్ల పొడవైన ఈ హై–స్పీడ్, యాక్సెస్–కంట్రోల్డ్ హైవే అందుబాటులోకి రావడంతో దిల్లీ నుండి దెహ్రాదూన్‌కు ప్రయాణ సమయం ఆరు గంటల నుండి కేవలం రెండున్నర గంటలకు తగ్గిందని మోదీ వివరించారు. ఈ కారిడార్ ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చివేస్తుందని, రోడ్లు, రైల్వేలు, జలమార్గాలు, విమానయాన రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారానే దేశ భవిష్యత్తు సుభిక్షంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల వృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ తరహా ప్రాజెక్టులు వేగవంతమైన ప్రయాణానికే కాకుండా ఆర్థిక ప్రగతికి కూడా బాటలు వేస్తాయని ఆయన పేర్కొన్నారు.

## పోలీస్ వాహనం ఢీకొని ఎఎస్ఐ మృతి

### డ్రైవర్ పరార్‌తో అనుమానాలు

**సంగారెడ్డి, ఏప్రిల్14 :** మానూర్ మండల కేంద్రంలో ఘోరప్రమాదం జరిగింది. ఏఎస్ఐ గోవింద్ నాయక్ ప్రమాదవశాత్తూ మృతిచెందారు. పోలీస్ స్టేషన్ ఎదుట నిలుచున్న అతనిపైకి పోలీస్ వాహనమే దూసుకెళ్లింది. ఏఎస్ఐకి తీవ్రగాయాలు అవ్వగా.. తోటి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో తీవ్రగాయాలతో చికిత్సపొందుతూ గోవింద్ ప్రాణాలు కోల్పోయారు.

అయితే, ఏఎస్ఐ మరణం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ వాహనం నడిపిన డ్రైవర్, హోమ్ గార్డ్ రామారావు ఘటన తర్వాత పరారయ్యాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గోవింద్‌పై హోమ్ గార్డు కక్ష పెంచుకుని వాహనంతో ఢీకొట్టి హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఏఎస్ఐ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఓవర్ లోడ్‌కు చెక్

**మొదటిపేజీ తరువాయి.** ఎటువంటి జరిమానా విధించరు. అయితే, అదనపు బరువు 10 శాతం నుండి 40 శాతం మధ్యలో ఉంటే, సాధారణ టోల్ రుసుము కంటే రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తారు. ఒకవేళ బరువు 40 శాతానికి మించి ఉంటే, సాధారణ టోల్ రుసుము కంటే ఏకంగా నాలుగు రెట్లు ఎక్కువ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

ఈ జరిమానా వసూలు ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. టోల్ ప్లాజాల వద్ద ఏర్పాటు చేసిన 'వే–ఇన్–మోషన్' యంత్రాల ద్వారా వాహనం కదులుతుండగానే బరువును లెక్కిస్తారు. ఒకవేళ టోల్ ప్లాజా వద్ద బరువు తూచే యంత్రం అందుబాటులో లేకపోతే, అటువంటి చోట ఎటువంటి ఓవర్‌లోడ్ రుసుము వసూలు చేయరు. ఈ జరిమానాలను కేవలం ఫాస్టాగ్ (ఖీూూఎఖుస్త్ర) ద్వారా మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది; నగదు చెల్లింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం లేదు. నిబంధనలను ఉల్లంఘించే వాహనాల వివరాలను జాతీయ వాహన రిజిస్టర్ (వాహన్ పోర్టల్)లో నమోదు చేస్తారు, దీనివల్ల సదరు వాహనంపై శాశ్వత రికార్డు ఉంటుంది. ఈ నిబంధనలు కొత్తగా వస్తున్నప్పటికీ, ఈ నోటిఫికేషన్ అమల్లోకి రాకముందు ఉన్న కొన్ని ప్రైవేట్ పెట్టుబడి ప్రాజెక్టులకు ఇవి నేరుగా వర్తించవని, అయితే ఆయా సంస్థలు అంగీకరిస్తేనే వీటిని అమలు చేస్తారని ప్రభుత్వం పేర్కొంది.

## ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టిస్తారా..?

### రేవంత్‌రెడ్డిని ప్రశ్నించిన కిషన్‌రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, ఆయన మాటలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధమని కిషన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు. వాస్తవాలను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి వితండవాదానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

దేశం మొత్తం ఒకటేనని, అటువంటిది ఉత్తరాది మరియు దక్షిణాది అంటూ ప్రాంతీయ చిచ్చు పెట్టడం సరికాదని కిషన్ రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనేతలు ఎక్కడి నుండి పోటీ చేశారో రేవంత్ రెడ్డి గుర్తు చేసుకోవాలని ఆయన ప్రశ్నించారు. అలాగే, దేశంలో దక్షిణాది నుండి ఉపరాష్ట్రపతులుగా పని చేసిన వారిని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీ తన మేధస్సుతో నడిపిస్తుంటే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని, అందుకే ఆయన కాంగ్రెస్‌కు అధికారిక కోశాధికారిగా వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్'ను కూడా ఆయన తప్పుబట్టారు. జనాభా మరియు జీఎస్‌డీపీ ప్రాతిపదికన సీట్ల పెంపు ఉండాలని రేవంత్ రెడ్డి కోరడం ప్రపంచంలో ఎక్కడా లేని విధానమని, అలాంటప్పుడు ఆదిలాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో అసెంబ్లీ సీట్లను తగ్గిస్తారా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలోని 70 శాతం రెవెన్యూ కేవలం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని గుర్తు చేస్తూ, హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా అని నిలదీశారు. అద్దాల మేడలో కూర్చుని రాళ్లు వేయడం మానుకోవాలని, రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డేనని కేంద్రమంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## ప్రాణం తీసిన చెరువులో షికారు సరదా

### ఈతరాక ఒక యువకుడు దుర్మరణం

**యాదాద్రి, ఏప్రిల్14** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని గౌస్ కొండ గ్రామ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సరదాగా షికారుకు వెళ్లిన యువకుల బృందంలో ఒకరు నీటిలో మునిగి గల్లంతయ్యారు. స్థానిక సమాచారం ప్రకారం.. ఆరుగురు యువకులు కలిసి గౌస్ కొండ గ్రామ సమీపంలోని చెరువు సమీపంలో సరదాగా గడపాలని నిర్ణయించుకున్నారు. ఒక బుట్ట పడవ సహాయంతో నీటిలోకి షికారుకు వెళ్లారు. అయితే, నీటి మధ్యలోకి వెళ్లిన తర్వాత ఊహించని విధంగా పడవ బోల్తా పడింది. పడవ బోల్తా పడటంతో అందులోని ఆరుగురు యువకులు నీటిలో పడిపోయారు. వారిలో ఐదుగురు యువకులు ఈత కొట్టుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. అయితే, పాండాల శివకుమార్ గౌడ్ అనే యువకుడు మాత్రం నీటి ఉధృతికి లేదా లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన శివకుమార్ గౌడ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనతో గౌస్ కొండ గ్రామంలో, యువకుడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సరదాగా వెళ్లిన విహారయాత్ర ఇలా ప్రాణాల మీదకు తీసుకురావడంతో తోటి మిత్రులు దిగ్భ్రం÷–రతికి లోనయ్యారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## ఓఆర్‌ఆర్‌పై ప్రమాదం: ఇద్దరు మృతి

**హైదరాబాద్, ఏప్రిల్14 :**
రంగారెడ్డి జిల్లా పెద్దఅంబర్‌పేట వద్ద ఔటర్ రింగ్‌రోడ్డు పై ప్రమాదం జరిగింది. మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలికి పోలీసులు క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## ఉస్మానియాలో అక్రమాలు

### విచారణ జరపాలన్న ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్, ఏప్రిల్14 :** ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య మంత్రికి లేఖ రాశానని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. చెన్నైకు చెందిన ప్రైవేట్ సంస్థకు ఆసుపత్రిలో శుభ్రత బాధ్యత అప్పగించారని వివరించారు. అధికారిక రికార్డుల ప్రకారం, ప్రభుత్వం ప్రతి నెలా సుమారు 787 మంది కార్మికులకు చెల్లింపులు చేస్తోందని, వాస్తవంగా విధుల్లో ఉన్న కార్మికులు 400 మందేనని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ప్రతి కార్మికుడికీ నెలకు సుమారు 11,400 చెల్లిస్తున్నారని, వాస్తవంగా పనిచేసే కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటంతో, ప్రతి నెల లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్న అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలు మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని విమర్శించారు.

## ఎయిర్‌పోర్టుల నిర్మాణంలో తెలంగాణకు అన్యాయం

### పలుమార్లు కోరినా పట్టించుకోని కేంద్రప్రభుత్వం

### పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

**పెద్దపల్లి, ఏప్రిల్14 :** తెలంగాణకు కేంద్రం ఎలాంటి నిధులు మంజూరు చేయాడంలేదని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కొత్త విమానాశ్రయాల గురించి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని.. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 9 విమానాశ్రయాలు ఉండగా తెలంగాణకు కేవలం ఒకటే విమానాశ్రయం ఉందని.. అయినా కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మంగళవారం మంథని పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి, శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు రావలసిన నిధుల పట్ల కేంద్ర మంత్రులు ప్రశ్నించడం లేదన్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రులు అమరావతి అభివృద్ధికి నిధులు కేటాయించాలని పార్లమెంట్‌లో మాట్లాడుతున్నారే తప్ప తెలంగాణ గురించి మాట్లాడడం లేదని ఆరోపించారు. రామగుండంలో సింగరేణి కార్మికుల కోసం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై పార్లమెంట్లో గళం విప్పుతామని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్లు పెంచడం కొరకు పోరాటం చేస్తామని తెలిపారు. కొన్ని రోజులుగా విద్యుత్ కార్మికులు చేస్తున్న సమ్మె గురించి సీఎం రేవంత్ కి వివరించి.. వారి సమస్యలు నెరవేరే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## చిక్కడపల్లి దేవస్తానం ఇవో సస్పెన్షన్

**హైదరాబాద్, ఏప్రిల్14 :** హైదరాబాద్ నగరంలోని చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవో కే.రామాంజనేయులును దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు సస్పెండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అవకతవకలు గుర్తించిన కమిషనర్ ఈవోను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన లెక్కలు లేవని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. స్వామివారికి సంబంధించి 2.30 కిలోల వెండి కిరీటానికి రసీదు ఇవ్వకపోవడం, కంసాలికి ఇచ్చిన కిరీటం 4 ఏళ్లుగా తిరిగి రాకపోవడంపై ప్రశ్నించిన భక్తుడికి ఈవో నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు.అంతే కాకుండా..పులిహోర, లడ్డూ ప్రసాదం తక్కువ పరిమాణంలో ఇవ్వడం, ఆలయ అ÷–దదె ఆదాయంపై లెక్కల నిర్వహణ లేకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అధికారులు.ఈవో రామాంజనేయులును సస్పెండ్ చేసిన కమిషనర్ అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

### ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్14** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్–అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అమెరికా–ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగిందన్నారు. పశ్చిమాసియా లో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

### ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**నాగర్‌కర్నూల్, ఏప్రిల్14 :** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ–గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు

# భారత రాజ్యాంగ నిర్మాతకు 'భట్టు రమేష్' ఘన నివాళి

- సమసమాజ స్థాపనే అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన గౌరవం
- రాజ్యాంగ నిర్మాతకు అక్షర నీరాజనం





**ఇల్లందు ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)**

ప్రపంచ గమనాన్ని మార్చిన మహా మేధావి, భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఇల్లందు మండల కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. బిజెపి మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్షర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టు రమేష్ మాట్లాడుతూ, కేవలం ఒక వ్యక్తిగా కాక ఒక వ్యవస్థగా దేశాన్ని ప్రభావితం చేసిన మహోన్నత శక్తి అంబేద్కర్ అని కొనియాడారు. "అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు కాదు, ఆయన ఈ దేశపు ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొంటూ, ఒక న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, పత్రికా సంపాదకుడిగా, సామాజిక సంస్కర్తగా ఆయన చూపిన చొరవ నేటి ఆధునిక భారతానికి పునాది అని రమేష్ వివరించారు. ముఖ్యంగా అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడం ద్వారా, ప్రజాస్వామ్య ఫలాలు సామాన్యుడికి అందేలా చేసిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను శాసించే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటులో ఆయన ఆలోచనలు ప్రామాణికంగా నిలిచాయని, ఇది ఆయన ఆర్థిక మేధస్సుకు నిదర్శనమని రమేష్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి యువత అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే సూత్రాలను జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అస్పృశ్యత అనే చీకటిని అక్షర జ్ఞానంతో పారద్రోలిన ఆ మహానుభావుడి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ గోపి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్, జిల్లా నాయకులు నాళ్ల సోమసుందర్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాసి, పవన్, యువమోర్చా నేతలు సందీప్, మధు, ప్రశాంత్, సతీష్, రజత్ కోరి, బబ్లు, శివమ్ తదితర నాయకులు పాల్గొని తమ నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి కేవలం ఉత్సవం కాదని, అది ఒక సామాజిక చైతన్యానికి స్ఫూర్తి అని ఈ సభ చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ గోపి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్, జిల్లా నాయకులు నాళ్ల సోమసుందర్, మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాసి, పవన్, యువమోర్చ జిల్లా నాయకులు సందీప్, యువమోర్చ మండల అధ్యక్షుడు మధు, ప్రశాంత్, సతీష్, రజత్ కోరి, బబ్లు, శివమ్ తదితర మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ రహిత యువ భారత నిర్మాణానికి యువత ముందుకు రావాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కారేపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు


**కారేపల్లి; 14-04-26:సింగరేణి ప్రతినిధి :(జన సంఘర్షణ)**

భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువకులు, కార్యకర్తలు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు నాణ్యమైన విద్య, స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, అదే అంబేద్కర్ ఆశయాలకు నిజమైన గౌరవమని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా రంగ సంస్థలను ప్రైవేటు పరంగా మార్చడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని విమర్శించారు. ఫలితంగా యువతలో నిరుద్యోగం పెరిగి వారి భవిష్యత్తు అనిశ్చితంగా మారుతోందన్నారు. కులం, మతం, జాతి పేరుతో ప్రజల మధ్య విభేదాలు రగిల్చి అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించేలా ఉన్నదని గుర్తుచేస్తూ, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసి విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ముఖ్యంగా యువత ఐక్యంగా నిలిచి ఈ దిశగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలు నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కార్యకర్తలు గాదె నరేష్, కాకాటి పృధ్వి, ఉప్పెల్లి అఖిల్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.




# భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




**హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 14 (జన సంఘర్షణ):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఏ, బి బ్లాక్ పరిధిలోని మూసాపేట్ లోని అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్, జనతానగర్ వడ్డెర బస్తి, అల్లాపూర్ లోని సఫ్దర్ నగర్, కేపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాప్, దయారుగూడా, వై జంక్షన్, బాలానగర్ రాజు కాలనీ, ఫిరోజ్ గూడా, బోయిన్ పల్లి చౌరస్తా, హస్మత్ పేట లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ నాయకులు బొల్లు కిషన్, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రాష్టంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా కొనసాగిస్తుందని అన్నారు. యువత విద్య, చైతన్యం, ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్ష్యులు మేకల రమేష్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, సతీష్ గౌడ్, యుగేందర్ రెడ్డి, తూము సంతోష్ పటేల్, ఆకుల నరేందర్, నరసింహా యాదవ్, చున్ను పాషా, లక్ష్మణ్ గౌడ్, రేణుక, భారతమ్మ, షహెన్షా, ఎడ్ల ప్రభాకర్, నర్సింగ్ రావు, కుసుమ భోగరాజు, గోవింద్ గౌడ్, శేఖర్ గజానంద్, జిల్లా శివ, జ్యోతి, రాము గౌడ్, రమేష్, మాట్టే ప్రసన్న కుమార్, ఇమ్రాన్, సుధాకర్ రెడ్డి, రేష్మ, హనుమంత్ రావు, కర్క నిఖిల్, రాజశేఖర్ రెడ్డి, షాహిద్, అహ్మద్, ఇమ్ము, మేకల మైఖల్, రాజేష్ గౌడ్, శ్రీధర్ చారి, జిబిన్, దళిత సంఘం సోదరులు, అంబేద్కర్ యువజన సంఘము సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

# అంబేద్కర్ భావజాలం కేవలం చరిత్ర కాదు..ఒక మార్గదర్శకం..

- గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



**హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 14 ( జనసంఘర్షణ )**

గాంధీనగర్ డివిజన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దళిత మోర్చ ఆధ్వర్యంలో ఆంధ్ర కేఫ్ చౌరస్తా, అరుంధతినగర్, ఏస్ ఆర్ టి, నేతాజీ నగర్ బస్తీ, ఎల్ ఐ సి బ్రిడ్జితో పాటు మలబస్తి లో నిర్వహించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొన్నారు.అంబేద్కర్ భావజాలం కేవలం చరిత్ర కాదు, ఒక మార్గదర్శకమని బహుజనుల గొంతుకగా నిలిచిన మహాత్ముడు, సమాజానికి సమానత్వాన్ని ప్రసాదించిన గొప్ప వ్యక్తి భారత రత్న బాబా సాహెబ్ డా" బి ఆర్ అంబేద్కర్ వారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిచారు మాజీ కార్పొరేటర్, కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, దళిత మోర్చ అధ్యక్షులు సత్యేంధర్, సాయికుమార్, బిజెపి నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్, రాజు, ఎం.ఉమేష్, మహమూద్, సురేష్ రాజు,సత్తి రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్ రావు, ప్రకాష్ యాదవ్, నీరజ్, లక్ష్మణ్ యాదవ్, సంయుక్త రాణి, అరుణ్ కుమార్ జ్ఞానేశ్వర్, రఘు యాదవ్, ప్రశాంత్, శేష కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వగేల పూజ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట14-4-2026 జన సంఘర్షణ**



మంగళవారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అశ్వారావుపేట టౌన్ లోని 7వ వార్డులో గల వారి విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ పూల దండలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆనాడు వారి ఆలోచనల ఫలితమే ఈరోజు వివక్ష లేని స్వతంత్ర భారతావని అని, వారు లిఖించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు కుల వివక్ష లేకుండా బడుగు , బలహీన వర్గాలకు విద్యా,వైద్యం సహా అన్నీ రంగాలలో ఉన్నత స్థితిలో సమాన అవకాశాల కల్పన జరుగుతుంది అని ,వారి స్ఫూర్తితో మనమందరం ఐక్యంగా నిలబడి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉండి అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్, ఉదయజ్యోతి, టౌన్ అధ్యక్షులు సంపూర్ణ, మాజీ జడ్పీటీసీ జూపల్లి రామారావు, నాయకులు కాసాని పద్మ చంద్ర మోహన్, భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, శ్రీరామూర్తి, పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఇల్లందులో ఘనంగా నిర్వహణ

- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ నివాళులు




**ఇల్లందు: ప్రతినిధి:( జన సంఘర్షణ)**

నవభారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి భారత రాష్ట్ర సమితి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ హరిప్రియ నాయక్, బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్పతనమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కీలక పాత్ర పోషించిందని, అంబేద్కర్ ఆలోచనల ఫలితమే రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ సచివాలయానికి ఆయన పేరు పెట్టడం, 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, మహిళా విభాగం, యువజన విభాగం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ..




**హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 14( జనసంఘర్షణ )**

జీవనోపాధికై వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రజలకు, డ్రైవర్లకు, తోపుడు బళ్ల చిరు వ్యాపారులకు రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ జయంతి సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నవ సేవా సంకల్ప ఆధ్వర్యంలో, సర్దార్ పటేల్ పార్క్ వాక్ మేట్స్ సహకారంతో భాగ్యలక్ష్మి కాలనీ కూడలివద్ద దాదాపు ఐదు వేల మందికి ఆయుర్వేద మజ్జిగ వితరణ జరిగింది. ఈ స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో నవ సేవా సంకల్ప చైర్మన్ మణి, సభ్యులు అజార్, మహేష్, సీనియర్ పాత్రికేయుడు తిప్పరాజు రమేష్ బాబు, వాక్ మేట్స్ రేణికుంట భాస్కర్, విష్ణు, రవి, హర్ష కుమార్, సుధా రామకృష్ణ, ఆంజనేయులు, ప్రసాద్, ఎంప్లాయిస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మాదిరెడ్డి పెంటా రెడ్డి, తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ అధ్యక్షుడు ప్రభుజి, ప్రధాన కార్యదర్శి రఘు సతీష్ కుమార్, సభ్యులు శ్రీనివాస రావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
బుధవారం
15 ఏప్రిల్ 2026

# వెంకట్ 'స్టెప్'.. ఇల్లందులో క్లాప్!

- నృత్య రంగానికి చిరునామా 'కడారి వెంకటేష్'
- 'మున్సిపల్' కార్మికుడికి అంతర్జాతీయ గుర్తింపు
- ఇల్లందులో మెగా సమ్మర్ క్యాంప్ షురూ!

ఇల్లందు ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)





సింగపూర్ స్టేట్ ప్రదర్శనలో భాగంగా



అంకితభావం ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపిస్తున్నారు ఇల్లందు మున్సిపాలిటీలో మోటార్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కడారి వెంకటేష్. పగలు ప్రజల దాహార్తిని తీర్చే విధి నిర్వహణలో ఉంటూనే, సాయంత్రం వేళల్లో నృత్య కళకు ప్రాణం పోస్తూ అంతర్జాతీయ వేదికలపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ఈ 'జానపద నృత్య కారుడు' ఇప్పుడు పట్టణానికి గర్వకారణంగా నిలిచారు.

**అంతర్జాతీయ వేదికపై అగ్రస్థానం:**

సింగపూర్‌లో జరిగిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ జానపద నృత్య పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన వెంకటేష్, మౌనికతో కలిసి చేసిన డ్యూయెట్ ప్రదర్శనకు ప్రథమ బహుమతి లభించింది. దాతల సహకారంతో విదేశీ గడ్డపై అడుగుపెట్టిన ఆయన, తన ప్రతిభతో ఇల్లందు పేరును ప్రపంచ పటంలో నిలిపారు. కేవలం అంతర్జాతీయ వేదికలే కాకుండా, హైదరాబాద్ రవీంద్రభారతి, త్యాగరాజు గానసభ వంటి ప్రతిష్టాత్మక వేదికలపై 2025లో 'స్వర్ణ నంది' అవార్డును అందుకోవడం ఆయన నైపుణ్యానికి నిదర్శనం.

**కష్టాల నుంచి కళా ప్రస్థానం వరకు:**

ఇల్లందు కోర్టు ఏరియాలోని ఒక సామాన్య పేద కుటుంబంలో పుట్టిన వెంకటేష్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. తండ్రి యాకయ్య (లేట్) అకాల మరణం, తల్లి వెంకటమ్మ అంగన్వాడీ ఆయాగా పనిచేస్తూ కొడుకును చదివించారు. బాల్యంలో మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు డ్యాన్స్ చేస్తూ కేరింతలు కొట్టిన వెంకటేష్, తన మేనమామ (ప్రజానాట్యమండలి నేత) రాజేశ్వరరావు స్ఫూర్తితో జానపద నృత్యంపై మక్కువ పెంచుకున్నారు. గత 20 ఏళ్లుగా నృత్య రంగంలో కొనసాగుతూ సుమారు 500కు పైగా ప్రదర్శనలిచ్చారు. బుల్లితెరపై జెమిని 'డాన్స్ బేబీ డాన్స్', ఈటీవీ 'ధూమ్' వంటి ప్రోగ్రామ్స్ లో తన సత్తా చాటారు.

**శిక్షకుడిగా, న్యాయ నిర్ణేతగా బహుముఖ ప్రజ్ఞ:**

ఏడు ఏళ్ల క్రితం 'వెంకట్ డాన్స్ అకాడమీ' స్థాపించి, వందలాది మంది చిన్నారులను కళాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. కేవలం వెస్ట్రన్ డాన్స్ మాత్రమే కాకుండా, మహిళలకు కోలాటంలో శిక్షణ ఇస్తూ సంస్కృతిని కాపాడుతున్నారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల చారి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు వంటి ప్రముఖులు ఆయనను సత్కరించారు. ఉమ్మడి ఏపీలోని విశాఖపట్నం, కర్నూలు, విజయవాడ వంటి నగరాల్లో జరిగిన పోటీల్లో ఎన్నో ప్రథమ బహుమతులు సాధించిన ఆయన, నేడు భూపాలపల్లి, పాల్వంచ వంటి ప్రాంతాల్లో డాన్స్ పోటీలకు లిన్యాయ నిర్ణేత (జీబఎస్త్రవ)లిగా వ్యవహరిస్తూ ఎంతో మందికి మార్గదర్శిగా నిలుస్తున్నారు.

**మున్సిపల్ కార్మికుడి నుంచి మాస్టర్ వరకు:**

వృత్తి రీత్యా మోటర్ ఆపరేటర్‌గా కఠిన శ్రమ చేస్తూనే, ప్రవృత్తిగా నృత్యాన్ని ప్రేమించడం వెంకటేష్‌లోని ప్రత్యేకత. తన సొంత బ్యానర్ మీద ప్రతి ఏటా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తూ, తనలాంటి ఎంతో మంది పేద కళాకారులకు అండగా నిలుస్తున్నారు. తాజాగా ఆయన ఆధ్వర్యంలో ఇల్లందులో నిర్వహించబోతున్న 56 రోజుల మెగా సమ్మర్ క్యాంప్ పట్టణ చిన్నారులకు ఒక గొప్ప వరం. కడారి వెంకటేష్ సాధించిన విజయాలు నేటి యువతకు ఒక గొప్ప పాఠం.

సమ్మర్ క్యాంప్ వివరాలు:

కళాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ఈ నెల 20వ తేదీ సోమవారం నుండి స్థానిక ఎంఆర్‌జీ నారాయణ స్కూల్ ప్రాంగణంలో ప్రతిరోజూ సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుంది. వెంకటేష్ మాస్టర్ తో పాటు ఎలుకపల్లి సాయి మాస్టర్ ఆధ్వర్యంలో ప్రొఫెషనల్ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ 56 రోజుల శిక్షణ ముగిసిన తర్వాత జూన్ 14న ఆదివారం నాడు భారీ ఎత్తున 'మెగా డాన్స్ ప్రోగ్రాం' నిర్వహించబడుతుంది. రవీంద్రభారతి వంటి వేదికలపై ప్రదర్శనలిచ్చిన అనుభవంతో, చిన్నారులలో స్టేజ్ ఫియర్ పోగొట్టి వారిని భావి కళాకారులుగా తీర్చిదిద్దడమే ఈ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలనుకునే ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంత తల్లిదండ్రులు క్రింది నంబర్లలో సంప్రదించవచ్చు: 8374579497, 7989163958, 9030099139.

# రాజేశ్వరి వృద్ధాశ్రయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- అన్నదానం, పండ్లు పంపిణీ చేసిన ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ సి హెచ్ వి రామారావు.



హైదరాబాద్,కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 14 (జన సంఘర్షణ):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు లు అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ డివిజన్ సాయి నగర్ ప్రాంతంలోని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు, ప్రముఖ వ్యాపారవేత్త సాయికుమార్ ఆధ్వర్యంలో రాజేశ్వరి వృద్ధాశ్రయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ..బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనం, పేదరికం, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాల కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. దేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులకు ఓటు హక్కు కల్పించాలని గుర్తు చేశారు. బాబా సాహెబ్ తన జ్ఞానాన్ని సిద్ధాంతాలకే పరిమితం చేయకుండా దేశ నిర్మాణంలో కార్యచరణగా మార్చారు. రాజ్యాగం ద్వారా ఒక బలమైన చట్టబద్ధమైన వ్యవస్థను మనకందించిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ ఆశయ స్మరణలో 135 వ జయంతి శు భాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్, బన్ను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న సామాజిక కార్యకర్తలు లయన్స్ క్లబ్ సభ్యులు వెంకటరెడ్డి, వృద్ధాశ్రమం వ్యవస్థాపకులు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# యాడారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

బీబీపేట్, ఏప్రిల్ 14 ( జన సంఘర్షణ )



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం యాడారం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటాంకు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి మ.గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ ఉపసర్పంచ్ సుద్దాల రాజు, అలాగే పాలకవర్గ సభ్యులు గ్రామ సిబ్బంది, రావర్తి అంజయ్య, లింగం తదుపరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

# పెద్దమల్లారెడ్డిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

భిక్కనూర్, ఏప్రిల్ 14 ( జన సంఘర్షణ )





కామారెడ్డి జిల్లా బిక్కనుర్ మండలం పెద్దమల్లారెడ్డీ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లరెడ్డి సర్పంచ్ కోదూరి సాయ గౌడ్, పాలకవర్గ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, జై భీమ్ నాయకులు, అన్ని వర్గాల నాయకులు అందరూ పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధం.. అంబేద్కర్ ఆశయమే గమ్యం

- ఇల్లందు జీఎం కృష్ణయ్య ఉద్ఘాటన

ఇల్లందు ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)



భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత దార్శనికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఇల్లందు జేకే కాలనీలో నిర్వహించిన వేడుకలు ఆలోచింపజేసేలా సాగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి జీఎం కృష్ణయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "చదువే వికాసానికి మార్గం" అని నమ్మి, అణగారిన వర్గాల చీకటి బతుకుల్లో అక్షర జ్ఞానంతో వెలుగులు నింపిన మహోన్నత శక్తి బాబాసాహెబ్ అని కొనియాడారు. జ్ఞానమే సర్వశక్తివంతమైన ఆయుధమని, అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ విద్యావంతులై సామాజిక అభ్యున్నతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలతో కూడుకున్నవని, విజ్ఞానంతో కూడిన సమాజం ఉన్నప్పుడే ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందుతాయని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నేతలు మరియు స్థానికులు పాల్గొని బాబాసాహెబ్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని ప్రతిన బూనారు.

# భారత ఐక్యతకు రాజ్యాంగమే వెన్నెముక

- కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారతదేశాన్ని ఏకతాటిపై ఉంచిన అద్భుత శక్తి రాజ్యాంగమని కొనియాడారు. "విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులతో విలసిల్లే మన దేశం నేడు ప్రపంచం గర్వించే స్థాయికి చేరడానికి బాబాసాహెబ్ కల్పించిన రాజ్యాంగ రక్షణలే కారణం" అని కలెక్టర్ అంకిత్ అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలు కాలక్రమేణా సంక్షోభాలను ఎదుర్కొన్నప్పటికీ, భారత రాజ్యాంగం అతి తక్కువ సవరణలతో నేటికీ శక్తివంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దార్శనికతకు, ఆయన మేధస్సుకు నిదర్శనమని ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి పౌరుడు సమానత్వంతో, ఆత్మగౌరవంతో జీవించేలా స్ఫూర్తినిచ్చిన మహోన్నత గ్రంథం మన రాజ్యాంగమని, దానిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు ఉద్ఘాటించారు. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల బాటలో పయనిస్తూ అభివృద్ధి ఫలాలను అట్టడుగు వర్గాలకు చేర్చడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# వెలుగులు పంచే చేతులకు ఆకలి కేకలా

- విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు యాకూబ్ షావాలీ మద్దతు

ఇల్లందు ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)




రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వెలుగులు నింపడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ల శ్రమను ప్రభుత్వం తక్కువ చేసి చూడటం దారుణమని టీయూసీఐ నాయకుడు యాకూబ్ షావాలీ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన భవనంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఏడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆర్టిజన్లు చేపట్టిన సమ్మెకు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. "ఏళ్ల తరబడి ప్రాణాలకు తెగించి విధుల్లో నిమగ్నమైన కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ప్రభుత్వానికి తగదు. నేడు వారు రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారంటే, వారి సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం మొండివైఖరి వీడి, ఆర్టిజన్లకు గౌరవప్రదమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. చీకటిని తరిమి కొట్టే ఈ కార్మికుల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపాల్సిన బాధ్యత ఉందని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని షావాలీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు మరియు కార్మికులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# హైదర్ నగర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 14 (జన సంఘర్షణ):



మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హైదర్ నగర్ చౌరస్తా దగ్గర అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని,నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్ర హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని ఇటువంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియచెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు.

జన సంఘర్షణ

బుధవారం
15 ఏప్రిల్ 2026

# అంబేడ్కర్ ఆశయాలే పోలీస్ వ్యవస్థకు దిక్సూచి

◆ **బాబాసాహెబ్ బాటే.. ఎస్పీ రోహిత్ రాజు బాధ్యత!**

కొత్తగూడెం ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)

భారత రాజ్యాంగ రూపశిల్పి, అపర మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు కొత్తగూడెం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం అత్యంత స్ఫూర్తిదాయకంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ, యువ అధికారి రోహిత్ రాజు బాబాసాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ చేసిన ప్రసంగం అటు పోలీసు సిబ్బందిని, ఇటు సామాన్య ప్రజలను ఆలోచింపజేసేలా సాగింది. బాబాసాహెబ్ గొప్పతనాన్ని విశ్లేషిస్తూ ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. "అంబేడ్కర్ అంటే కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక సామాజిక విప్లవ శక్తి. ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రజాస్వామ్య విలువలు కలిగిన రాజ్యాంగాన్ని మనకు అందించి, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహోన్నత దార్శనికుడు ఆయన" అని కొనియాడారు. చట్టం ముందు అందరూ సమానులే అనే రాజ్యాంగ మూలసూత్రం వల్లే నేడు పోలీస్ వ్యవస్థ పారదర్శకంగా పని చేయగలుగుతోందని, ప్రతి బాధితుడికి న్యాయం అందించే బాధ్యతను రాజ్యాంగమే మనకు కల్పించిందని ఆయన గుర్తుచేశారు. అంబేడ్కర్ చేసిన గొప్ప కార్యాలను ప్రస్తావిస్తూ.. మహిళా సాధికారతకు బాటలు వేసిన 'హిందూ కోడ్ బిల్లు', కార్మిక చట్టాల్లో ఆయన తెచ్చిన మార్పులు, మరియు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన ఆర్బీఐ ఏర్పాటులో ఆయన చూపిన మేధస్సు నేటికీ అజరామరమని ఎస్పీ పేర్కొన్నారు.



"ఒక వ్యక్తి ఎంత ఎదిగినా తన మూలాలను మరచిపోకూడదని, జ్ఞానాన్ని ఆయుధంగా మలచుకుని సమాజాన్ని ఉద్ధరించాలని అంబేడ్కర్ తన జీవితం ద్వారా నిరూపించారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిన ఘనత ఆయనకే దక్కుతుంది" అని ఉద్వేగభరితంగా ప్రసంగించారు. రాజ్యాంగ పరిరక్షణలో పోలీసులు మొదటి వరుసలో ఉండాలని, బాబాసాహెబ్ కలలుగన్న సమసమాజ స్థాపనలో భాగస్వాములు కావడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని నిశ్చయించుకున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న పోచారం

బాన్సువాడ/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని బస్టాండు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు. పాల్గొన్న బాన్సువాడ డీఎస్పీ, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ...స్వాతంత్రం అనతరం పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్. కోట్ల జనాభాతో, విభిన్న జాతులు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో నేడు పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగుతూ, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటే అది రాజ్యాంగ స్ఫూర్తి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ భారత నిర్మాణానికి బాటలు వేద్దాం అని తెలిపారు



## బిచ్కుంద మున్సిపాలిటీలో అంబేద్కర్ జయంతి నిర్వహించిన మునిసిపల్ సీమ రమేష్ సెట్కర్

బిచ్కుంద/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

జుక్కల్ నియోజకవర్గం శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు స్ఫూర్తితో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఆవిష్కరించి ఘనంగా సత్కరించడం. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ చేసిన త్యాగం కృషి వల్లే నేడు మనకు రాజ్యాంగం ద్వారా హక్కులు లభించాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి బిచ్కుంద మార్కెట్ వ్యాపారస్తులు కుమార్ సెట్ విజయ్ సెట్ శ్రీను సెట్, నాయకులు, కార్యకర్తలు,అంబేద్కర్ సంఘం బిచ్కుంద మండల అధ్యక్షులు బొగడమీద సాయిలు, కౌన్సిలర్స్ ధర్పల్లి గంగాధర్, నౌషా నాయక్, ముజాహిద్ ప్రేమ్ సెట్, 4వ వార్డు కౌన్సిలర్, రెండవ వార్డు కౌన్సిలర్, చింతల హన్మండ్లు ~ావీజ డైరక్టర్ ,అశోక్ గంగారం ,మక్కాజ సాయిలు, బోగుడమీద బాలయ్య, బోగుడమీద శంకర్ ,బొగుదమీద చేశీదు, ఉత్తమ్ నాయక్, జలీల్ బాయ్, బుక్క వార్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నిజామాబాద్ విద్యాశాఖలో సెక్షన్ల మార్పుపై వివాదం

◆ **ఆదేశాల ఉల్లంఘన, అవినీతి ఆరోపణలు**

నిజాంబాద్ జిల్లా/ఏప్రిల్ 13/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెక్షన్ల మార్పు ప్రక్రియపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డైరెక్టర్ ఆదేశాలను పక్కనపెట్టి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను ఆదాయం ఉన్న సెక్షన్లకు మార్చడంపై అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెక్షన్ల మార్పు ప్రక్రియపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డైరెక్టర్ ఆదేశాలను పక్కనపెట్టి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను ఆదాయం ఉన్న సెక్షన్లకు మార్చడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఆదాయం ఉన్న సెక్షన్లలో ఎక్కువ కాలం పనిచేసిన సిబ్బందిని ఆదాయం లేని సెక్షన్లకు బదిలీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఆదేశాలను పాక్షికంగానే అమలు చేశారని, పలువురు ఉద్యోగుల విషయంలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపణలు వస్తున్నాయి.




ప్రస్తుతం కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, వీరిపై ఏసీబీ విచారణ కూడా జరుగుతోందని సమాచారం. 2018లో నేరం రుజువైన ఒక ఉద్యోగిని కూడా ఆదాయం ఉన్న సెక్షన్ కు మార్చడం వెనుక ఉన్నతాధికారుల ప్రమేయంపై అనుమానాలు బలపడుతున్నాయి. సీనియర్ అసిస్టెంట్ హోదా సెక్షన్ కు జూనియర్ అసిస్టెంట్ ను కేటాయించడం, బదిలీ అయిన ఉద్యోగి అదే రోజున డిప్యుటేషన్ పై తిరిగి కార్యాలయానికి రావడం వంటివి ప్రభుత్వ బదిలీ విధానాన్ని ప్రశ్నించేలా ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. కార్యాలయంలో ఒకే అధికారి సుదీర్ఘకాలం కొనసాగడం కూడా ఇలాంటి అవకతవకలకు కారణమవుతోందని అంటున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. పారదర్శకత లోపించిందని, నిబంధనల ప్రకారం సెక్షన్ల మార్పులు జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

## కొప్పు కళ్యాణ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

హైదరాబాద్,కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు,ఏప్రిల్ 14 (జన సంఘర్షణ):




భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శతకోటి వందనాలు తెలుపుతూ మంగళవారం రోజ 9వ ఫేస్ కాలనిలో కొప్పు కళ్యాణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెపిహెచ్బి బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం ఒక్కటే రచించడం కాదు పేద బడుగు వర్గాల అందరు సమానత్వమే అనే విధానాన్ని తీసుకువచ్చారు ప్రతి ఒక్క పౌరుడు ఆయన దారిలో నడవాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో 200 మందికి అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగినది. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అంబేద్కర్ జయంతి అనగానే అందరికీ సమానత్వంగా జరుపుకొని ఒక పండుగని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ భాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్మిక నాయకుడు ఆనంద్, మల్లేశం, జీడి సునీల్ కుమార్,శిరీష,రజిని రుద్రమ, సంజీవ్, ప్రశాంత్,బాలు,అమర్, గణేష్,శివ లీల,శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోడిచర్ల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

పోత్తంగల్ కోడిచర్ల/, ఏప్రిల్ 14/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని కోడిచర్ల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ఈర్వంత్ మాట్లాడుతూ.. భీమ్రావు రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మహు అనే గ్రామం లో రాంజీ మాలోజీ సక్పాల్ బీమాబాయ్ దంపతులకు జన్మించారు. అసలు పేరు భీమారావు రంజి అంబావడేకర్. వీరు మరాఠీ నేపథ్యం కలవారు. ఆరేళ్ల వయసులోనే తల్లి చనిపోయింది.బాల్యం నుండే బాబాసాహెబ్ ను కుల వివక్ష వెంటాడుతూనే ఉంది బాబాసాహెబ్ ఒక్క కులానికి పరిమితం కాదు. అన్ని కులాలకు సమానంగా చూసిన మహనీయుడు. అందరు బాబాసాహెబ్ అడుగు జాడల్లో నడవాలని చెప్పారు . కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు ప్రకాష్, ఉపాధ్యక్షులు రాములు, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్ రాజకీయాలకు కేరాఫ్



◆ **పోచారంపై టిఆర్ఎస్ నాయకులు**

వర్ని/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి సిద్ధ హస్తుడని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి అధికారం లేకపోవడంతో కాంగ్రెస్ లో చేరి ప్రస్తుతం ఆ పార్టీ నాయకులనే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. పదవి వ్యామోహం, కాంట్రాక్టుల పేరుతో దోచుకోవడం పోచారంకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవడంతో దానిని తప్పించుకోని తిరిగి బీఆర్ఎస్ లోకి వచ్చే ఎత్తుగడలో భాగం గానే పోచారం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఇచ్చిన గౌరవాన్ని మర్చిపోయి కాంగ్రెస్ లో చేరారన్నారు. ఆయన కుమారుడికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవి బీఆర్ఎస్ కట్టబెట్టిందని గుర్తు చేశారు. ఆయన కుమారుల కంటే ముందు నుంచి పార్టీలో ఆయనతో ఉన్న మండల స్థాయి నాయకులను ఎవరిని పోచారం ఎదగనివ్వలేదని గుర్తు చేశారు. ఆయన వ్యాపారాలు, కాంట్రాక్టులు కోసమే ఆయన రాజకీయాలు చేస్తారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు యలమంచిలి శ్రీనివాస్ రావు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వార్త రాసినందుకు ఓ సారు నాపై కొంతమందితో దుష్ప్రచారాలు

- సీనియర్ రిపోర్టర్ అశోక్ కాంప్లె పై విమర్శలు
- కొందరు పెద్దలు సీనియర్ నాయకులు నిజం నిజానికి నిర్భయంగా వార్తలు అతనిపై కేసులు పెట్టడం ఎంతవరకు కరెక్ట్
- ఇది ఒక బాన్సువాడ నియోజకవర్గానికి పరిమితం

రుద్రూర్ అక్బర్ నగర్/ఏప్రిల్14(జన సంఘర్షణ)

నేను రౌడీ షీటర్ ని. నాపై రౌడీ సీట్ కేసు ఎలా చేశారో తెలుసా సార్. రాజకీయ శక్తులు పోలీసు వ్యవస్థపై ఒత్తిడి చేసి కేసులు లేకున్నా తప్పుడు కేసులు సృష్టించి రౌడీషీట్ చేశారు సార్. చేసిన కేసులు నిలబడ్డాయా కొట్టివేయబడ్డాయి. కోర్టులో జడ్జిమెంట్ కాపీలు ఉన్నాయి చూపిస్తా. ఇక బోధన్ శివాజీ మహారాజు కేసు విషయంలో నేను లేకున్నా నాపై నిరాదరంగా జైలుకు పంపారు అక్రమ కేసు బనాయించారు. సారు చాలామంది వద్ద నాపై దుష్ప్రచారాలు చాలా బ్యాడ్ గా ప్రచారం చేస్తున్నారు. తప్పు అలాగే కొంతమంది చేస్తున్నారు తప్పు. ఇలా చేయడం కంటే కేసులు చేసి జైలుకు పంపండి. కేసులు చేయండి కోర్టులో తేల్చుకుంటాము. అంతేకానీ దుష్ప్రచారం చేయకండి. నోరు ఉంది కదా అని ఒక దళితుడిని విమర్శలు చేయడం అందరి ముంగట తప్పుగా ప్రచారం చేయడం చాలా దారుణం నిజంగా తప్పు చేసి ఉంటే ప్రజల ముందు నిరూపించండి. చాలా పెళ్లిళ్లు అయినాయని, చీటర్, బ్లాక్మెయిలర్ అని, 30కి పైగా కేసులు ఉన్నాయని ఆయన ఎప్పుడు దొరుకుతాడో ఆయన ఇరికిద్దామని వార్తలు రాయడం కోసం ఆయనను ఎందుకు పిలిపిస్తున్నారు. ఇలా దుష్ప్రచారాలు చేయడం చాలా అవివేకం. సారు నేను తప్పు చేసి ఉంటే కేసులు చేయండి. జైలుకు పంపండి కేసులు చేస్తే కోర్టులో తేల్చుకుంటాం. ఇప్పటివరకు నాపై చేసిన కేసులన్నీ నిరాదన కేసులు కోర్టు కొట్టి వేసింది జడ్జిమెంట్ నాకు ఫీవర్గా వచ్చింది అది మాత్రం గుర్తు పెట్టుకోండి. నాపై 30 కేసులు ఉన్నట్టు రుజువు చేస్తారా నాకు ఎన్ని పెళ్లిళ్లు అయినాయో నాకు తెలియదు రుజువు చేసి నా యొక్క సతీమణి ఎంతమందో నా పక్కన నిలబెడతారా. నోరు ఉంది కదా అని ఒక దళితుడి పై నిరాధారంగా విషపూరితంగా ఎవరి ముందు అంటే వారి ముందు నా వ్యక్తిగత మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం కేవలం దళితున్ని కించపరచడం కాదా.



సారూ జర దళితుడిపై కరుణించండి దుష్ప్రచారాలు చేయకండి నిర్ధారణ చేయండి తప్పు చేసి ఉంటే నిజంగా కేసులు నిజంగా అయితే జైలుకు పంపండి నేను సిద్ధం కోర్టులో చూసుకుంటా . ఆ సారు ఎందుకు చేస్తున్నారో జనాలకు తెలుసు ఎవరి ఒత్తిడితో చేస్తున్నారో జనాలకు తెలుసు కానీ ఎవరు మెప్పు పొందడం కోసం చేస్తున్నారో జనాలకు తెలుసు. నాపై నిరాదన కానీ ఏదైనా ఫిర్యాదు వస్తే విచారణ చేసి నిజం అనుకుంటే కేసులు చేయండి జైలుకు పంపండి కానీ దుష్ప్రచారాలు నా వ్యక్తిగత మనోభావాలు దెబ్బ తీసే విధంగా తిట్ల పురాణాలు నాపై విమర్శలు అవకులు చెయ్యకండి సారు కేవలం దళితున్ని కాబట్టి అలా చేస్తున్నారు.

# కుర్నపల్లిలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

- రూ.5.10 కోట్ల సీఆర్ఆర్ నిధులతో అభివృద్ధి వేగం

ఎడపల్లి ఏప్రిల్ 14 ( జన సంఘర్షణ)

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామం నుండి ఏరాజ్‌పల్లి వరకు 7.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు రాష్ట్ర ప్రభుత్వం సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.5.10 కోట్లు మంజూరు చేసింది. ఈ రోడ్డు పనులకు ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడి రైతులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు చేరవేయడానికి ఈ రహదారి కీలకంగా మారుతుందని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావడానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. అలాగే రోడ్డు నిర్మాణం పూర్తైన తరువాత భారీ వాహనాలు, ముఖ్యంగా ట్రాక్టర్ల వల్ల రోడ్డు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల అభివృద్ధికి కట్టుబడి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారని కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరిగె సాయిలు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ అంధన్, డిసిసీ అధ్యక్షుడు నాగేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మానాల మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు



రజిత యాదవ్, జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ బి, విరానంద్ రావు, ఉప సర్పంచ్ స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హన్మంతు రెడ్డి, సంజయ్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా 189 యూనిట్ల రక్త సేకరణ

- రక్తదాతలను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించిన కలెక్టర్

కామారెడ్డి/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో భారత రాజ్యాంగ రూపశిల్పి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఎస్సీ, ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం, ప్రభుత్వ వైద్యశాలలోని చికిత్స పొందుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రక్తదానం చేసిన వారికి హెల్మెట్లను అందజేసిన కామారెడ్డి రక్తదాతల సమూహము, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది. తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు వేసవికాలంలో రక్తం దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికోసం మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని,భారత రాజ్యాంగాన్ని రూపొందించి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పాటుపడిన వ్యక్తి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం కొత్త ఆలోచనకు నాంది పడుతుందని,189 యూనిట్ల రక్తాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా సేకరించడం రాష్ట్రంలోనే మొదటిసారి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి రక్తదాన శిబిరాలను ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఆధ్వర్యంలో ఆరు వేల యూనిట్ల రక్తాన్ని మూడు సంవత్సరాల కాలంలో సేకరించడం జరిగిందని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేయడం జరిగింది.రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ




ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకటి, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు కట్ట రవి కుమార్, నరేష్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షుడు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి వెంకటేష్, సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్, రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ, జాలిగామ శ్రీకాంత్, కొత్త బీమ్ రాజ్,రాజన్న రాజయ్య, వంశీకృష్ణ, కాంబ్లీ కిషన్ వంశీకృష్ణ, ఎంఈఓ లు ఎల్లయ్య, జోసఫ్,రాజు,అంబేద్కర్ సంఘాలు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.

# మల్కాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

బీబీపేట్, ఏప్రిల్ 14 ( జన సంఘర్షణ )

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మల్కాపూర్ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ చిత్రపటం కు పూలమాలలు వేసి.విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ నాగరాజ్, ఉప సర్పంచ్ లక్ష్మి రవి, పాలకవర్గ సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, యూత్ సభ్యులు అన్ని వర్గాల నాయకులు అందరూ పాల్గొన్నారు.





# హకీమ్ లాంటి వ్యక్తి పోతంగల్ మండలానికి గర్వ కారణం

- పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే హకీమ్ వ్యక్తిత్వం చాలా గొప్పది
- హంగర్గా ఫారం లో జిల్లా ర్యాంకర్ ను సన్మానించిన హకీమ్
- చేతన్‌నగర్ గ్రామంలో నిరుపేద వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్.ఎంఏ.హకీమ్



పోతంగల్ జిల్లా పల్లి ఫారం/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

పోతంగల్,దీక్షప్రభ:నిజమాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గా ఫారం గ్రామానికి చెందిన ఆదిల్ అన్సార్‌కు చదువులో మంచి ప్రతిభ ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నిజామాబాద్ లోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి జిల్లా స్థాయిలో బైపిసి గ్రూప్లో ఐదవ ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సామాజిక సేవాకర్త డాక్టర్.ఎంఏ.హకీమ్సోమవారము ఆదిల్ అన్సార్, అతని తల్లిదండ్రులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలోని చేతన్ నగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యోగాజి అనే వ్యక్తి అనారోగ్యం పాలై చికిత్స పొందుతున్నందున ఆయనకు డాక్టర్.హకీమ్ అండగా నిలిచారు. గ్రామ సర్పంచ్ సునీల్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఆర్థిక అవసరాలకు ఆసుపత్రి ఖర్చులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు ఎజస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# బైంసాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



- ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్

భైంసా, ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)

డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బైంసా పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ముధోల్ శాసనసభ్యులుపవార్ రామారావు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేద్కర్ చేసిన గొప్ప సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సామాజిక న్యాయానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లతో చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, బైంసా పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను త్వరలోనే ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించనున్నట్లు స్పష్టం చేశారు.

# ఘనంగా డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ముధోల్, ఏప్రిల్ 14 (జన సంఘర్షణ)

ముధోల్ మండల కేంద్రంలో మంగళవారం డా .బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘ నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. దేశంలో అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆ మహానుభావుడి ఆశయాలు కొనసిసాగద్దామని పిలుపునిచ్చారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చేతన్ నగర్ గ్రామానికి చెందిన శ్రీ యోగాజికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ ఎంఏ.హాకిము

పోత్తంగల్ చైతన్ నగర్/ఏప్రిల్14/(జన సంఘర్షణ)

పొతంగల్ మండల కేంద్రంలో రోగికి ఆర్థిక సహాయం చేతన్ నగర్ గ్రామానికి చెందిన శ్రీ యోగాజి గత మూడు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి నారు. వారికి సరిగా వైద్యం అందక ఆరోగ్యం మరింత క్షమించి కాలు వేలు తీయబడ్డాయి. ఆర్థికంగా పరిస్థితి బాగా లేక ప్రైవేట్ ఆస్పత్రుల్లో ట్రీట్మెంట్ చేయించలేక సరైన మందులు అందక ఇంటి వద్దనే ఉన్నారు అక్కడి సర్పంచ్ గారు ఇట్టి విషయం డాక్టర్ ఎంఏ హకీంకి తెలియజేయగా వారు వెంటనే స్పందించి యోగాజి ఇంటికి వెళ్లి తగిన ఆర్థిక సాయం అందించడం అయినది. అందుకు వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, సర్పంచ్ సునీల్ , డాక్టర్ ఎంఏ హకీంకి చాలా ధన్యవాదాలు తెలిపినారు. వీరి తోపాటు జల్లపల్లి ఫారం మాజీ సర్పంచ్ షేరు, హంగర్గ మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, దయతర గ్రామ ప్రజలు ఉన్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
15 ఏప్రిల్ 2026

## "ఈ రోజు మనం చూస్తున్న ఈ దృశ్యం సాధారణం కాదు...



**కోటగిరి/ఏప్రిల్14/(జన సంఘర్షణ)**
మన అందరం కలిసి, ఒకే వేదికపై నిలబడి,
భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడంజరిగింది ---
ఇది మన గౌరవానికి, మన ఐక్యతకు ఒక గొప్ప ఉదాహరణ!
అంబేద్కర్ గారి ఆశయాలను గుండెల్లో పెట్టుకున్న ఒక మహిళగా
ఈ వేదికపై నిలబడి ఉన్న ప్రతి ఒక్కరిని చూస్తే నాకు గర్వంగా ఉంది...
ఇది కేవలం కార్యక్రమం కాదు...
ఇది మన ఐక్యతకు ప్రతీక!
ఈ రోజు మనం గౌరవంగా నిలబడ్డాం అంటే,
మహిళలు ధైర్యంగా ముందుకు వస్తున్నారు అంటే,
అది అంతా అంబేద్కర్ గారి పోరాట ఫలితం
మహిళల కోసం ఆయన చేసిన త్యాగాలు---
చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేనివి!
ఆ రోజుల్లో మహిళలకు హక్కులు లేకపోయినా,
అంబేద్కర్ గారు ముందుకొచ్చి
"మహిళ కూడా సమాన హక్కులతో జీవించాలి" అని గర్జించారు!
ఈ రోజు ఈ వేదికపై ఒక మహిళగా నేను నిలబడ్డాను అంటే---
అది అంబేద్కర్ గారి ఆశయాల విజయమే!
ఇక్కడ నిలబడి ఉన్న ప్రతి యువతి, ప్రతి మహిళ---
భవిష్యత్తులో నాయకత్వం వహించాలి!
అదే మన అంబేద్కర్ గారి కల!
"అంబేద్కర్ గారి ఆశయాలు ఇక్కడ జీవిస్తున్నాయి!"
రేపటి అభివృద్ధికి పునాది కావాలి!
చివరగా...
"ఒక మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది...
కుటుంబం బలపడితే గ్రామం బలపడుతుంది...
గ్రామం బలపడితే దేశం బలపడుతుంది!"
జై భీమ్! ఈకార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ మధు ,కోటగిరి ఎస్సై సునీల్,ఎమ్మార్పీ లీడర్ పోజీరావ్,ఎంపీటీసీ కొట్టం మనోహర్,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఘావీజ, చైర్మన్ హనుమంత్, సామాజిక సేవకర్త డాక్టర్ హాకిము,ప్రకాష్ పటేల్, శేఖర్, దౌలయ్య,ఆనంద్,నాగయ్య సార్,సిద్దుచిన్నలు పెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**ఎడపల్లి ఏప్రిల్ 14,( జన సంఘర్షణ )**
ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో మంగళవారం పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. గ్రామస్తులు, ముదిరాజ్ సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు

**పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పిఆర్ టియుటిఎస్ నాయకులు**

**/జహీరాబాద్:**
జహీరాబాద్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన సమానత్వం, న్యాయం, సామాజిక మార్పు మార్గం నేటి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషి చరిత్రాత్మకమని కొనియాడారు.

# చిట్కుల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలు

**ఘనంగా నిర్వహించి పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డప్పు రాజు..!**

**సంగారెడ్డి . ఏప్రిల్ 14 . (జన సంఘర్షణ )**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో అంబేద్కర్ జన్మదినోత్సవ సందర్భంగా గ్రామ ప్రముఖుల అంబేద్కర్ యువజన సంఘం మరియు మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది రాజ్యాంగ నిర్మాత అనగారీనా వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం తో ప్రాణం పోసిన మహానీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ సమానత్వం స్వాతంత్రం న్యాయం కోసం జీవితాంతం పోరిన మహానేత ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన ఆయన ఆలోచనలు ఎల్లప్పుడు మనకు మార్గదర్శకం



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఆయన జయంతి సందర్భంగా మానేయలకు ఘన నివాళులు అర్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డపు రాజు అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బేగారీ వెంకటేష్ ,శ్రీశైలం యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, తలారి ఆంజనేయులు , మరియు అంబేద్కర్ యువజన నాయకులు బాంద్రోల్ల రాజు, శ్రావణ్ కుమార్, మున్సిపల్ కార్మికులు అందరూ పాల్గొన్నారు

# నిజాంబాద్ జిల్లాలో సిక్కుల పవిత్ర పండుగ బైశాఖి

**సిక్కు సోదరి సోదరీమణులు అత్యంత వైభవంగా ర్యాలీని నిర్వహించి తమ భక్తి పర్వశాన్ని చాటుకున్నారు....**

**నిజామాబాద్ సిటీ . ఏప్రిల్ 14 . (జన సంఘర్షణ )**
ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు మరియు పెద్దలు పిల్లలు యువత సంతోషా గానాలతో ముందుకెళ్లారు... ఈ ర్యాలీని ట్రాఫిక్ పోలీసులు క్రమబద్ధీకరిస్తూ ఆధ్యాంతం ఏ లోటు పాటు లేకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమం సుభాష్ నగర్ నుండి మొదలై గాజులపేట గురుద్వారా దాకా కొనసాగింది... మూడు రోజులపాటు కొనసాగిన ఈ పండగ ర్యాలీతో నేటితో ముగిసింది... ఈ కార్యక్రమంలో మత పెద్దలు దర్శన్ సింగ్ సోకి మరియు మత పెద్దలు, యువత, చిన్నారులు పాల్గొన్నారు..



# కత్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**సుజాతనగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు నందు ఘనంగా నిర్వహణ**

**సుజాతనగం :**
సుజాతనగర్ సెంటర్ నందు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవాసమితి అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కత్తి బాలకృష్ణ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన సేవలు, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి విపులంగా వివరించారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పించడంలో ఆయన పాత్రను కొనియాడుతూ, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు.కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన దారిలో నడవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ఆయన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నాగ సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఇరవై ఒకటవ విభాగం ప్రజాప్రతినిధి చింతలపూడి శ్రావణి, ఇరవై రెండవ విభాగం ప్రజాప్రతినిధి లింగం పుష్పవతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బత్తుల వీరయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు చింతలపూడి జగన్, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు వీర్ల రమేష్, సిపిఎం పార్టీ రైతు సంఘాల నాయకుడు నల్లగోపు పుల్లయ్య, బచ్చల కూర శ్రీను, సిపిఎం పార్టీ యువ నాయకుడు ఉడుగుల శ్రీకాంత్, బ్లూ ఇండియా పార్టీ జిల్లా నాయకుడు ముఖ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రాజేష్,



తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఏలూరి శ్రీనివాస్, దేవి ప్రసాద్, బుడగ జంగాల జిల్లా నాయకులు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు చెల్లి రవి, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకుడు కత్తి వెంకన్న, కాగాడి బాబు, చర్ల అమృత రావు, గంగపురి వెంకటేశ్వర్లు, బీసీ సంఘం, మున్నూరు కాపు సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు సాంబశివరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ వేడుకలు ప్రాంతంలో ఐక్యతకు, సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచాయి.

# చంపుతానని బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రౌడీషీటర్ ను అరెస్ట్ చేసిన కోరుట్ల పోలీసులు

**వివరాలు వెల్లడించిన సీఐ బి.సురేష్ బాబు**

**కోరుట్ల :**
కోరుట్ల పట్టణంలోని వ్యాపారవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ చంపుతానని బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రౌడీ షీటర్ విత్తనాల నాగరాజును అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు తెలిపారు. మంగళవారం ఎస్సై చిరంజీవి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్పల్లి డి.ఎస్.పి. ఏ.రాములు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో కూడా నాగరాజుపై రెండు మర్డర్ కేసులు మరియు ఎక్స్టార్షన్ కేసులు నమోదు కాబడినది, ఇతనిపై గతంలో పీడీ యాక్ట్ కూడా




నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది. పట్టణ వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేసిన కేసులో విత్తనాల నాగరాజు తో పాటు మరొక నిందితుడు కూడా ఉన్నట్లు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. తొందర్లోనే అతన్ని కూడా పట్టుకుని అరెస్టు చేస్తామని వెల్లడించారు. అంతేకాకుండా ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రౌడీ షీటర్ నాగరాజు తో కానీ అతని సహచరులతో కానీ ఎవరైనా సంబంధాలు కలిగి ఉంటే వారితో తిరిగిన ప్రతి ఒక్కరిపై ప్రత్యేక నిఘాపెట్టి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోబడతాయని సిఐ హెచ్చరించారు. కోరుట్ల పట్టణ ప్రజలు వ్యాపారస్తులు ఎవరినైనా కానీ భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడితే బలవంతపు వసూళ్లకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలందరికీ పోలీసు తరపున విన్నపం ఏమనగా ఎవరూ కూడా భయభ్రాంతులకు గురికాకుండా ఆందోళన చెందకుండా మిమ్మల్ని ఎవరైనా బెదిరించిన నిర్భయంగా పోలీసు వారికి సమాచారం తెలపగలరు. లేదా డయల్ 100 ని సంప్రదించగలరు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co